# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్

## 2012 - 2013

పిల్లలు జాతి సంపద. వారిలో దాగి ఉన్న వైయక్తిక ప్రతిభ, వ్యుత్పత్తులను వెలికితీసి నాణ్యమైన విద్య ద్వారా అభివృద్ధి పరిచి, వారిని, వారివారి అభిలషణీయమైన రంగాలలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలనేదే పాఠశాల విద్యాశాఖ సంకల్పం. ఈ దిశలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ (APSCERT) దేశంలోనే ఉత్తమోత్తమ విద్యావేత్తల సహకారంతో, రాష్ట్రంలో ఉన్న అందరు Stake Holders (విద్యలో భాగస్వాములైన ఎల్లరను) ఆలోచన విధానాలను దృష్టిలో ఉంచుకొని బాలల విద్యా హక్కుచట్టం-2009, NCF -2005 నకు అనుగుణంగా చక్కని విద్యా ప్రణాళిక (curriculum) రూపొందించినది. అది ఈ విద్యా సంవత్సరం 2012-13 నుండి అమలులోకి వస్తుంది. పాఠశాల విద్యకు ఇదే పునాది. దీనిలో భాగమే పాఠశాల విద్య (1 నుండి 10 తరగతుల) పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దృక్పథం. అది ఏదన

# APSCF-2011

## రాష్ట్ర దృక్పథం (Vision of the State)

*ఇతరులను సరిగా అర్థం చేసుకుంటూ బాధ్యతాయుతులైన పౌరులుగా పిల్లలందరూ రూపొందేందుకు ఉన్నత ప్రమాణాలుగల నాణ్యమైన విద్యను ప్రతి పిల్లవాడికి అందజేయడమే రాష్ట్రదృక్పథం. పిల్లలకు వాళ్ల పరిసరాల పట్ల అవగాహన ఉండి దాన్ని గురించి వాళ్లు విమర్శనాత్మకంగా ఆలోచించాలి. వాళ్లు శ్రద్ధగా వినాలి. నిర్భయంగా మాట్లాడాలి. చదివినదీ, విన్నదీ అర్థం చేసుకోవాలి. అంతేకాక దాన్ని ప్రశ్నించగలగాలి. స్నేహపూరితమైన సహజ అభ్యసన వాతావరణంలో పిల్లలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించేందుకు, సందేహ నివృత్తి చేసుకునేందుకు ఉపాధ్యాయులు దోహదపడాలి. పిల్లల నైపుణ్యాలను పెంపొందిస్తూ అర్థవంతమైన బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి. ఉపాధ్యాయులు సమాజం నుండి నేర్చుకుంటూ, నేర్చుకున్న దాన్ని తరగతి గదిలో అన్వయించాలి. పాఠశాల తమదనే భావన తల్లిదండ్రులలోనూ, సమాజంలోనూ ఉండాలి. వాళ్లు పాఠశాల కార్యకలాపాల్లో పాల్గొనాలి. యాంత్రికత, భౌతికత, పోటీతత్వం ప్రబలమవుతున్న ఈ ప్రపంచంలో సహకారం, ప్రతిస్పందన, మానవీయ, నైతిక విలువలకు పాఠశాల స్థానం కల్పించాలి.*

మీ ముందున్నది అదే దృష్టి, అదే దృక్పథం. ఈ దృష్ట్యా విద్యా విషయక క్యాలెండర్ రూపొందించబడినది. దీని అమలులో కీలక పాత్ర పోషించేవారు మా ఉపాధ్యాయులే. వారి అంకిత భావాలు, సామర్థ్యాలు, బోధన అభ్యసన నైపుణ్యాలు, కార్యశీలతలే మా లక్ష్యాలను దరిచేరుస్తాయి అని ఆశిస్తూ, పిల్లలకు మంచి భవిష్యత్తు ఆకాంక్షిస్తూ...

సర్వ శిక్షా అభియాన్
అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

కమీషనర్ మరియు సంచాలకులు,
పాఠశాల విద్యాశాఖ
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

రాష్ట్ర పథక సంచాలకులు,
రాజీవ్ విద్యామిషన్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

# ప్రాథమిక పాఠశాలల కాలనిర్ణయ పట్టిక

**ఎ. రాష్ట్రంలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు (హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు, జిల్లా కేంద్రాలకు మినహాయించి)**

| | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | స్వల్ప విరామం | మూడవ పీరియడ్ | నాల్గవ పీరియడ్ | భోజన విరామం | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ | స్వల్ప విరామం | ఏడవ పీరియడ్ | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 నుండి 5 తరగతులకు | 9-00 | 9-05 | 9-05 నుండి 9-15 | 9-15 నుండి 10-00 | 10-00 నుండి 10-40 | 10-40 నుండి 10-50 | 10-50 నుండి 11-35 | 11-35 నుండి 12-15 | 12-15 నుండి 1-15 | 1-15 నుండి 2-00 | 2-00 నుండి 2-40 | 2-40 నుండి 2-50 | 2-50 నుండి 3-35 | |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 60 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 45 ని॥ | |

**బి. రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలకు, హైదరాబాదు, సికింద్రాబాద్ జంటనగరాలకు**

| | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | స్వల్ప విరామం | మూడవ పీరియడ్ | నాల్గవ పీరియడ్ | భోజన విరామం | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ | స్వల్ప విరామం | ఏడవ పీరియడ్ | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 నుండి 5 తరగతులకు | 8-45 | 8-50 | 8-50 నుండి 9-00 | 9-00 నుండి 9-45 | 9-45 నుండి 10-25 | 10-25 నుండి 10-35 | 10-35 నుండి 11-20 | 11-20 నుండి 12-00 | 12-00 నుండి 1-00 | 1-00 నుండి 1-45 | 1-45 నుండి 2-25 | 2-25 నుండి 2-35 | 2-35 నుండి 3-20 | |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 60 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 45 ని॥ | |

**సూచనలు :** హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో గల పాఠశాలలకు, రంగారెడ్డి జిల్లాలో గల పాఠశాలలను ప్రాంతాలనుబట్టి కాలనిర్ణయ పట్టిక (వ్యవధి తగ్గకుండా) ఆమోదించుటకు జిల్లా కలెక్టర్లతో చర్చించి మార్పులు చేర్పులు చేపట్టుకోవచ్చు.

# ప్రాథమికోన్నత పాఠశాలల కాలనిర్ణయ పట్టిక

**ఎ. రాష్ట్రంలోని అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు (హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు, జిల్లా కేంద్రాలకు మినహాయించి)**

| | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | స్వల్ప విరామం | మూడవ పీరియడ్ | నాల్గవ పీరియడ్ | భోజన విరామం | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ | స్వల్ప విరామం | ఏడవ పీరియడ్ | ఎనిమిదవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 6 & 7 తరగతులకు | 9-00 | 9-05 | 9-05 నుండి 9-15 | 9-15 నుండి 10-00 | 10-00 నుండి 10-40 | 10-40 నుండి 10-50 | 10-50 నుండి 11-30 | 11-30 నుండి 12-10 | 12-10 నుండి 1-10 | 1-10 నుండి 1-55 | 1-55 నుండి 2-35 | 2-35 నుండి 2-45 | 2-45 నుండి 3-25 | 3-25 నుండి 4-05 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని | 40 ని॥ | 40 ని॥ | 60 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ |

**బి. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలకు, హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలకు**

| | మొదటి గంట | రెండవ గంట | స్కూల్ అసెంబ్లీ | మొదటి పీరియడ్ | రెండవ పీరియడ్ | స్వల్ప విరామం | మూడవ పీరియడ్ | నాల్గవ పీరియడ్ | భోజన విరామం | ఐదవ పీరియడ్ | ఆరవ పీరియడ్ | స్వల్ప విరామం | ఏడవ పీరియడ్ | ఎనిమిదవ పీరియడ్ |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 6 & 7 తరగతులకు | 8-45 | 8-50 | 8-50 నుండి 9-00 | 9-00 నుండి 9-45 | 9-45 నుండి 10-25 | 10-25 నుండి 10-35 | 10-35 నుండి 11-15 | 11-15 నుండి 11-55 | 11-55 నుండి 12-55 | 12-55 నుండి 1-40 | 1-40 నుండి 2-20 | 2-20 నుండి 2-30 | 2-30 నుండి 3-10 | 3-10 నుండి 3-50 |
| కేటాయించిన సమయం | | | 10 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ | 60 ని॥ | 45 ని॥ | 40 ని॥ | 10 ని॥ | 40 ని॥ | 40 ని॥ |

# కాల నిర్ణయ పట్టిక - ప్రాథమిక పాఠశాలల విషయవారీ భారత్వం

**1 నుండి 5 తరగతులకు వారంనకు కేటాయించబడిన పీరియడ్లు (ఒక్కోతరగతికి)**

| | కరిక్యులర్ (విద్యా విషయక) సబ్జక్టులు | | | | కో-కరిక్యులర్ సబ్జక్టులు | | | వారంనకు మొత్తం పీరియడ్లు (ఒక తరగతికి) |
|---|---|---|---|---|---|---|---|---|
| విషయం/ కృత్యం | ప్రథమ భాష పీరియడ్లు | గణితం పీరియడ్లు | పరిసరాల విజ్ఞానం పీరియడ్లు | ఆంగ్లం పీరియడ్లు | కళావిద్య (చిత్రలేఖనం, కవిత్వము, నాటకం సంగీతము, నాట్యం) పీరియడ్లు | శారీరక ఆరోగ్య విద్య / పనివిద్య పీరియడ్లు | నీతి విద్య పీరియడ్లు | |
| పీరియడ్ల సంఖ్య | 10 (5 సెషన్లు) | 12 (6 సెషన్లు) | 6 | 6 | 3 | 3 | 2 | 42 |

**గమనిక :** 1 సెషన్ అనగా రెండు వరుస పీరియడ్లు

# పాఠశాల విద్యాశాఖ – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## జూన్ - 2012

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 12.06.2012 పాఠశాల పునఃప్రారంభం.
- 12.06.2012 ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి కాలనిర్ణయ పట్టిక తయారీ. నిరంతర సమగ్ర మూల్యాంకనానికి అనుగుణంగా కళలు, పని విద్య, నీతి విద్య.... మొదలైన వాటి బాధ్యతలను పంచడం.
- 14.06.2012 పిల్లలకు పాఠ్య పుస్తకాల పంపిణీ.
- 18.06.2012 నుండి 02.07.2012 వరకు విద్యా పక్షోత్సవాల నిర్వహణ. 1వ తరగతిలో మరియు ఇతర తరగతులలో పిల్లలను చేర్చుకోవడం, పాఠశాల వదిలి వెళ్ళేవారికి బదిలీ పత్రాలు ఇవ్వడం.
- 18.06.2012 నుండి 23.06.2012 వరకు పిల్లలకు ప్రతి సబ్జెక్టులో ప్రారంభ పరీక్ష (బేస్‌లైన్) నిర్వహణ.



పాఠశాల విద్యా కార్యక్రమాల సమీక్షలో రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రిగారు మరియు విద్యాశాఖమంత్రి వర్యులు

### పనిదినాలు : 17 రోజులు

### జూన్ - 2012 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | సంసిద్ధతా కార్యక్రమాలు<br>1. పలక | సంసిద్ధతా కార్యక్రమాలు<br>1. సందడే – సందడి | సంసిద్ధతా కార్యక్రమాలు<br>1. తొలకరి చిరుజల్లులు | సంసిద్ధతా కార్యక్రమాలు<br>1. తెలుగు వెలుగు (గేయం) | సంసిద్ధతా కార్యక్రమాలు<br>1. దేశభక్తి |
| ఇంగ్లీషు | School readiness programme | 1. At the Zoo<br>2. Where are you sweaty? | 1. Talking Train | 1. Nothing is difficult<br>Work sheet - 1 | 1. Sanju Changes<br>Work book Unit - 1 |
| గణితం | పూర్వగణిత భావనలు (5)<br>ఆకారాలు (12) | సంసిద్ధతా కార్యక్రమాలు<br>20 వరకు సంఖ్యలు | సంసిద్ధతా కార్యక్రమాలు | సంసిద్ధతా కార్యక్రమాలు<br>సంఖ్యామానం (7) | సంసిద్ధతా కార్యక్రమాలు<br>సంఖ్యామానం–సంజ్ఞామానం (7) |
| పరిసరాల విజ్ఞానం | 1. మన కుటుంబం (5)<br>కుటుంబ సభ్యులు,<br>చుట్టూ ఉన్న కుటుంబాలు<br>2. పాఠశాల (10)<br>నాబడి, నాతోటి విద్యార్థులు | 1. మన కుటుంబం (4)<br>కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు<br>2. పండుగలు (3)<br>పాఠశాలలోని సభ్యులు<br>నాకు మా బడి అంటే ఇష్టం | 1. కుటుంబం (10) | 1. మానవ శరీరం – ఆరోగ్యం పరిశుభ్రత (1.1–1.3) | 1. మానవ శరీరం – ఆరోగ్యం పరిశుభ్రత (1.1–1.4) |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య |
| సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |

### జూన్ - తరగతి వారీగా, విషయవారీగా ప్రారంభ పరీక్షలో, విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం




1వ తరగతి




2వ తరగతి




3వ తరగతి




4వ తరగతి




1వ తరగతి

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 20.06.2012 24.06.2012 వరకు ప్రారంభ పరీక్ష ఫలితాల విశ్లేషణ, విద్యా ప్రమాణాల వారీగా పిల్లల ప్రగతిని గుర్తించడం. ఏయే సామర్థ్యాలలో పిల్లలు వెనుకబడ్డారో గుర్తించడం, ప్రత్యామ్నాయ బోధనకు ప్రణాళిక తయారు చేయడం.
- 25.06.2012 పాఠశాల స్కౌట్స్, గైడ్స్ యూనిట్లను రిజిష్టర్ చేయించుట.
- 26.06.2012 నుండి 30.06.2012 వరకు పాఠశాల గ్రంథాలయం, ప్రయోగశాల, బోధనాభ్యసన సామగ్రిని వినియోగించడం కోసం సిద్ధం చేయడం.
- బాలల సంఘాల ఏర్పాటు, బాధ్యతల పంపిణీ.
- నిరంతర సమగ్ర మూల్యాంకనం కోసం రిజిష్టర్‌ను ఏర్పాటు చేసుకోవడం. ప్రారంభ పరీక్ష ఫలితాలను నమోదు చేయడం.
- 1, 2, 3 తరగతులలో పాఠాలకనుగుణంగా స్నేహబాల కార్డులను బోధనాభ్యసన ప్రక్రియల్లో వినియోగించడం. పిల్లలకు కార్డుల ద్వారా జట్లలో అభ్యాసం కల్పించడం.
- సంసిద్ధత కార్డులుపయోగించి తరగతిలో కొనసాగుటకు కావలసిన కనీస సామర్థ్యాలు పొందేలా అభ్యాసం కల్పించాలి.

# ప్రార్థన సమావేశం - నిర్వహణ - సూచనలు

## పాఠశాల ప్రార్థన సమావేశం (అసెంబ్లి)లో నిర్వహించాల్సిన అంశాలు

1. వందేమాతరం
2. మా తెలుగుతల్లికి మల్లెపూదండ
3. విద్యార్థుల ప్రతిజ్ఞ

ఎ) ప్రాథమిక పాఠశాలలు

సోమ, మంగళ, బుధ (ప్రథమ భాషలో)

గురు, శుక్ర,, శని (ఆంగ్లంలో)

బి) ప్రాథమికోన్నత పాఠశాలలు

సోమ, మంగళ (ప్రథమ భాషలో)

బుధ, గురు (తృతీయ భాషలో)

శుక్ర,, శని (ద్వితీయ భాషలో)

4. సూక్తి సుధ
5. పచ్చదనం-పరిశుభ్రత, ఆరోగ్యంపై సూచనలు
6. నేటి వార్తలలోని ముఖ్యాంశాలు, స్థానిక వార్తలు
7. Thought for the day లేదా 'మా ప్రశ్న - మీ జవాబు' (GK ప్రశ్న)
8. ప్రధానోపాధ్యాయుల సందేశం, ముఖ్య ప్రకటనలు
9. జాతీయ గీతం

**సూచనలు :**

1. మొదటి గంటకే ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ ప్రార్థన స్థలానికి చేరుకోవాలి. రెండవ గంటకు ప్రార్థన నిర్వహణ ప్రారంభమవ్వాలి.
2. ప్రార్థన సమావేశానికి ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరు కావాలి. ఆయా తరగతులవారీగా విద్యార్థులు క్రమశిక్షణతో, వరుస క్రమంలో ఉండేట్లు తరగతి ఉపాధ్యాయులు చూడాలి.
3. నేటిసూక్తి కోసం 'సూక్తి సుధ'లోనివి గాని, సేకరించిన సూక్తులుగాని, రోజుకు ఒకటి చొప్పన ప్రార్థనా సమయంలో ఉపాధ్యాయులు / విద్యార్థులు వినిపించాలి.
4. ఉపాధ్యాయులు ప్రార్థనలో విధిగా పాల్గొనాలి. ఉపాధ్యాయులు ఏ కారణం చేతనైనా ప్రార్థనకు హాజరుకాకపోతే వారు ఉదయంపూట సి.ఎల్ (CL) లేదా అర్హతగల్గిన సెలవు పెట్టాలి.
5. వినూత్న కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులను అభినందించాలి. వారు సేకరించిన, రాసిన, గీసిన అంశాలు ప్రదర్శించాలి.
6. ప్రార్థన సమావేశంలో ప్రధానోపాధ్యాయుల సందేశం కోసం కేటాయించబడిన సమయంలో ప్రధానోపాధ్యాయులు/ ఉపాధ్యాయులు/ పిల్లలు జాతీయ నాయకులు, స్వాతంత్ర్య సమరయోధుల గురించి లేదా పర్యావరణ పరిరక్షణ మొదలైన అంశాలపై సందేశం ఇవ్వాలి.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## జులై - 2012



మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం - 2011ను ఆవిష్కరించడం.

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- పిల్లల ప్రవేశాలను అడ్మిషన్ రిజిష్టర్‌లో నమోదు చేయాలి.
- 11.07.2012 నాటికి వికలాంగులను గుర్తించి వారికి ఉపకరణాలు, ఉపకారవేతనాల కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తులు పంపించాలి.
- అన్ని సబ్జెక్టులలో విద్యా ప్రమాణాల ఆధారంగా జూలైలో పూర్తయిన పాఠాల గురించి పిల్లల ప్రగతిని C.C.E. రిజిష్టర్‌లో నమోదు చేయాలి.
- మొదటి ఫార్మాటివ్ మూల్యాంకనం ($FA_1$) కోసం జూన్, జూలై మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధారంగా C.C.E. రిజిష్టర్‌లో పిల్లల ప్రగతిని నమోదు చేయాలి.
- సంసిద్ధత కార్డులుపయోగించి తరగతిలో కొనసాగుటకు కావలసిన కనీస సామర్థ్యాలు పొందేలా అభ్యాసం కల్పించాలి.
- 1, 3 శనివారాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి.
- పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి.

**పనిదినాలు : 25 రోజులు**

### జులై - 2012 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | సంసిద్ధతా కార్యక్రమాలు<br>2. పడవ 3. ఉడత 4. బలపం | సంసిద్ధతా కార్యక్రమాలు<br>2. దీపావళి 3. జాబిల్లిరావే 4.కోతి గొను | 2.బాలభీముడు (8) • సీసాభూతం (1)<br>3. దారితప్పిన బాలు (8) | మిత్రలాభం<br>పరోపకారం, సాహస బాలిక | కాకి - నక్క, ఉపకారం<br>సంక్రాంతి |
| ఇంగ్లీషు | 1. Ammu and her family | 1. Where are you sweaty?<br>2. Visit to Uncle's house | 1. The little Red Hen | 1. Sharing Nine Elephants<br>Work sheet - 2 | 1. Bittu is going<br>Work book Unit - 2 |
| గణితం | 1 నుండి 5 వరకు సంఖ్యలు (10)<br>6 నుండి 9 వరకు సంఖ్యలు (15) | సంసిద్ధతా కార్యక్రమాలు<br>10 నుండి 99 వరకు - పునశ్చరణ (25) | ఆకారాలు - ఆకృతులు (20)<br>సంఖ్యలు (1) | సంఖ్యామానం-సంజ్ఞామానం (13)<br>కూడిక (10), తీసివేత (2) | సంఖ్యామానం - సంజ్ఞామానం (8)<br>సంకలనం (8) - వ్యవకలనం (9) |
| పరిసరాల విజ్ఞానం | 3. మన శరీరం (10)<br>• శరీర బయటి భాగాలు • తలలోని భాగాలు<br>4. ఆటలు<br>• ఇంట్లో ఆడే ఆటలు • ఆటల సామగ్రి<br>5. కాలాలు | 4. మన శరీరం (3)<br>• శరీర బయటి భాగాలు - చేసే పనులు<br>5. మనం ఆడే ఆటలు (4)<br>• పాఠశాల/గ్రామంలో ఆడే ఆటలు • జట్టు ఆటలు<br>6. కాలాలు (3) • కాలాల ప్రభావం - మానవుని జీవనం | 2. ఎవరేం పనిచేస్తారు? (10)<br>3. ఆడుకుందాం (8) | 1. జనాభా కుటుంబం (2.1-2.2) (10)<br>1. మన దేశం (11.1-11.6) (12) | 2. నా కుటుంబం (2.1-2.3) (12)<br>9. ప్రయాణం (9.1-9.3) (10) |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య |
| సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |

### జూలై - తరగతి వారీగా, విషయవారీగా ఫార్మాటివ్ మూల్యాంకనం ($FA_1$)లో విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం




1వ తరగతి




2వ తరగతి




3వ తరగతి




4వ తరగతి




5వ తరగతి

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- వరుసగా 3 - 5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం-నేర్చుకుందాం' రేడియో పాఠాలను కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతివారీగా వినిపించాలి.
- 2.07.2012 రోజు పాఠశాలలో ఉన్న పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. అలాగే "Deworming cum Handwashing day" లో భాగంగా పిల్లలందరికీ మాత్రలు ఇవ్వడానికి ఎన్ని మాత్రలు కావాలో మండల ఆరోగ్య కేంద్రాలకు తెలియజేయాలి. పిల్లల ఆరోగ్య వివరాలు హెల్త్‌కార్డులో నమోదు చేయాలి.
- గ్రంథాలయ పీరియడ్‌లో గ్రంథాలయ పుస్తకాలు చదివించాలి. పఠనానంతర కృత్యాలు చేయించాలి.
- కంప్యూటర్లు ఉన్న పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత అభ్యసనం అమలు జరిగేలా చూడాలి.
- నెలకు నిర్ధారించిన ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి. సమీక్షించాలి.
- మూడు రోజులకు ఒకసారి మాస్‌డ్రిల్ చేయించాలి.

**తెలుసుకోవాలనే కోరిక విషయాలను శోధించడానికి పురికొల్పుతుంది**

# కాలనిర్ణయ పట్టిక (Time Table)- సూచనలు

**ఈ సూచనలు అన్ని పాఠశాలలకు (గ్రామీణ, పట్టణ, జంటనగరాలు, జిల్లా కేంద్రాలలో ఉన్న పాఠశాలలకు) వర్తిస్తాయి.**

- పాఠశాల పనిదినాలు 220 రోజులకు తగ్గరాదు. (విద్యా సంవత్సరంలో)
- ఉపాధ్యాయుని పని భారము (Workload) వారంనకు (బాలల విద్యాహక్కు చట్టం-2009 ననుసరించి) 45 గంటలు (బోధన అభ్యసన కార్యక్రమాల తయారీతో సహా)
- ఉపాధ్యాయులు తమ తరగతికి చెందిన కాలనిర్ణయ పట్టికను తరగతి గదిలో ప్రదర్శించాలి. ప్రధానోపాధ్యాయుని వద్ద అన్ని తరగతులకు చెందిన కాలనిర్ణయ పట్టిక అందుబాటులో ఉండాలి.
- పైన కాలనిర్ణయ పట్టిక విషయవారీ భారత్వములలో సూచించిన విధంగా కాలనిర్ణయ పట్టిక తయారుచేసుకోవాలి.
- 'విందాం - నేర్చుకుందాం' రేడియో కార్యక్రమం ద్వారా పాఠాలు ప్రసారమౌతున్న రోజుల్లో ఆ తరగతికి చెందిన కాలనిర్ణయ పట్టికలో స్వల్ప మార్పులు చేసుకోవాలి.
- కంప్యూటర్లు అందుబాటులో ఉన్న పాఠశాలల్లో కంప్యూటరు ఆధారిత అభ్యసనం కోసం తరగతివారీగా కాలనిర్ణయ పట్టికలో సమయాన్ని కేటాయించుకోవాలి.
- ఒకటవ తరగతికి రెగ్యులర్ ఉపాధ్యాయుడు మాత్రమే బోధించాలి.
- ఉపాధ్యాయులకు తరగతివారీగా బాధ్యతలు కేటాయించాలి. అంటే ఉపాధ్యాయులు తమకు కేటాయించిన తరగతి/ తరగతులకు చెందిన అన్ని విషయాలను (Subjects) తామే బోధించాలి. ప్రధానోపాధ్యాయుడు కూడా ఈ విషయంలో తరగతి/ తరగతులకు బాధ్యత వహించాలి.
- తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఆంగ్లం సబ్జెక్టుల వలననే ఆరోగ్య విద్య, కళా విద్య, పని విద్య, ఆటలు వ్యాయామ విద్య, మ్యూజిక్ మరియు డాన్స్ వంటి వాటిని కూడా సబ్జెక్టులుగానే భావించాలి. వాటికి కేటాయించిన పీరియడ్లలో తప్పనిసరిగా వాటిపై పిల్లలకు అభ్యాసం కల్పించాలి.
- ప్రధానోపాధ్యాయుడు ఆ రోజు హాజరుకాని ఉపాధ్యాయుల స్థానంలో మొదటి పీరియడ్ ప్రారంభ సమయానికే తాత్కాలిక కాలనిర్ణయ పట్టికను రూపొందించి అమలు పరచాలి. ఎట్టి పరిస్థితులలోను విద్యార్థులను తరగతి గదిలో ఉపాధ్యాయుడు లేకుండా ఖాళీగా ఉంచరాదు.
- పాఠశాల గ్రంథాలయ పుస్తకాలను పిల్లలతో చదివించాలి. పిల్లలు ఇంటికి పుస్తకాలను తీసుకెళ్లి చదివేలా లేదా భోజన విరామ సమయంలో చదివేలా ప్రోత్సహించాలి.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## ఆగష్టు - 2012

## ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 04.08.2012 న తల్లిదండ్రులు, యస్.యం.సి సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిని తెలియజేయాలి, ప్రదర్శించాలి.
- 05.08.2012 ఉపకార వేతనాలకై సాంఘిక సంక్షేమశాఖకు ప్రతిపాదనలు పంపించాలి.
- 15.08.2012 న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి.
- 'విందాం – నేర్చుకుందాం' రేడియో కార్యక్రమాన్ని కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతుల వారీగా వినిపించాలి.
- దూరవిద్య ద్వారా అందించే పాఠ్యాంశాలను పిల్లలకు చూపించాలి.
- పిల్లలందరూ తమ అనుభవాలు, ప్రతిస్పందనలతో డైరీ రాసేలా చూడాలి.



**పనిదినాలు : 23 రోజులు**

## ఆగష్టు - 2012 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 5. అరక 6. జడ<br>7. పనస 8. శనగ | 5. భైరవుడు<br>6. చిట్టిచిట్టిమిరియాలు<br>7. పొట్టేలు కన్నతల్లి | 4. ఏమౌతుందో (7) • ఋతువులు(1)<br>5. పారిపోయిన గిన్నెలు(6) • దయ(1)<br>6. మహాత్ముడు(7) • పరుగో పరుగు(1) | 5. బాలల దినోత్సవం (8)<br>6. కుటీర పరిశ్రమలు (8)<br>7. చెట్లు పెంచుదాం (7) | 5. పేరు పెట్టండి (8)<br>6. వినతిపత్రం (8)<br>7. ఆరోగ్యం (7) |
| ఇంగ్లీషు | **1. Going to school.** | **1. My Village fair**<br>**Work Sheet – 3** | **1. A Phone call**<br>**Unit - 3** | **1. The Computer** | **1. The Wise Friend** |
| గణితం | 1 నుండి 9 వరకు ముందు, వెనుక, మధ్య సంఖ్యలు<br>ఎక్కువ తక్కువ భావనలు (18)<br>'0' భావన (5) | మూడంకెల సంఖ్యలు (16)<br>మూడంకెల సంఖ్యలను పోల్చడం (7) | సంఖ్యలు (19)<br>కూడిక (4) | తీసివేత (8)<br>గుణకారం (15) | గుణకారం (10)<br>భాగహారం (10)<br>భాజనీయత సూత్రాలు (3) |
| పరిసరాల విజ్ఞానం | 6. జంతువులు (20)<br>• మనచుట్టూ ఉన్న జంతువులు/పక్షులు/కీటకాలు | 7. జంతువులు (10)<br>• గ్రామంలో ఉండే జంతువులు • అడవుల్లో ఉండే జంతువులు<br>• పక్షులు • కుట్టే కీటకాలు | 4. జంతువులు వాటి నివాసాలు (10)<br>5. మన చుట్టూ ఉన్న మొక్కలు (10) | 3. పని ఆట<br>12. మన ప్రభుత్వం | 3. పని ఆట<br>10. మన భూమి |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య |
| సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |



## ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 1, 3 శనివారాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి. పిల్లల ప్రగతిపై చర్చించాలి. తదుపరి మాసానికి లక్ష్యాలను నిర్ధారించాలి.
- ఉపాధ్యాయులందరూ స్కూలు కాంప్లెక్స్ సమావేశాలకు తప్పక హాజరుకావాలి.
- అసైన్‌మెంట్‌లో భాగంగా పిల్లలకు ప్రాజెక్టు పనులు ఆయా సబ్జెక్టు వారిగా ఇవ్వాలి.
- గోడపత్రిక పోస్టుబాక్స్ మొదలగు వినూత్న కార్యక్రమాలు అమలు పరచాలి సమీక్షించాలి.
- మూడు రోజులకు ఒకసారి పిల్లలందరిచే మాస్‌డ్రిల్ నిర్వహింపజేయాలి.
- ఒకటి, రెండు, మూడు తరగతుల్లో అదనపు అభ్యసనం కోసం స్నేహబాల కార్డులను పాఠ్యపుస్తక బోధనభ్యసన ప్రక్రియల అనంతరం పిల్లలకు ఇచ్చి వాటిలోని కృత్యాలను నిర్వహింపజేయాలి. తద్వారా విద్యాప్రమాణాలను సాధింపజేయాలి.
- వరుసగా 3 – 5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.

**ప్రయత్నమనేది చేస్తూ ఉంటే ఏదో ఒక రోజు మన లక్ష్యాన్ని మనం సాధించగలుగుతాం!**

# ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచనలు

## విద్యాహక్కుచట్టం 2009 ప్రకారం ఉపాధ్యాయుల విధులు, బాధ్యతలు :

- అధ్యాయం-2, సెక్షన్-4లో ఆరు సంవత్సరాల వయస్సు పైబడిన పిల్లలు ఎవరైనా పాఠశాలలో చేరకపోతే, చేరినా ఎలిమెంటరీ విద్యను పూర్తి చేసుకోకపోతే అతడు ఆ వయస్సుకు తగిన తరగతిలో తప్పక ప్రవేశం కల్పించాలి. అయితే వయోపరిమితికనుగుణంగా తరగతిలో ప్రవేశం పొందిన పిల్లలు తరగతిలోని ఇతర పిల్లలతో సమాన స్థాయిని పొందడానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. ఇందుకు కాలపరిమితిని నిర్దేశించాలి.
- సెక్షన్-16 ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేంత వరకు పాఠశాలలో చేరినా ఏ విద్యార్థిని కూడ ఒకే తరగతిలో నిలిపివేయడం గాని పాఠశాల నుంచి తొలగించడం గాని చేయరాదు.
- సెక్షన్-23 ప్రకారం ఎన్.సి.టి.ఇ. నిర్దేశించిన విద్యార్హతలు (ఎన్.సి.టి.ఇ. నోటిఫికేషన్ తేది: 23.08.2010) కలిగిన వారే ఉపాధ్యాయులుగా పనిచేయడానికి అర్హులు.
- సెక్షన్-24 ప్రకారం ఉపాధ్యాయులు బడికి సకాలంలో హాజరుకావాలి. నిర్ణీత సమయంలో సిలబస్‌ను పూర్తి చేయాలి. పిల్లలు నేర్చుకునే సామర్థ్యాన్ని అంచనా వేయాలి. అవసరాన్ని బట్టి అదనపు తరగతులకు బోధన నిర్వహించాలి.
- సెక్షన్-29లో సూచించిన విధంగా ఉపాధ్యాయులు విద్యాప్రణాళికను పూర్తి చేయాలి. విద్యా విషయక సాధికార సంస్థ సిద్ధం చేసిన విద్యా ప్రణాళిక, మూల్యాంకన కార్యక్రమాలను రూపొందించేటపుడు కింది అంశాలను పరిగణలోకి తీసుకోవాలి.

  - రాజ్యాంగంలో పొందుపరచిన విలువలకు అనుగుణంగా ఉండాలి.
  - విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి వీలుగా ఉండాలి.
  - పిల్లల జ్ఞానాన్ని, సామర్థ్యాలను, నైపుణ్యాలు పెంపొందించాలి.
  - పిల్లల్లో శారీరక, మానసిక శక్తులను సంపూర్ణంగా అభివృద్ధి చేయాలి.
  - కృత్యాలు, పరిశోధన, అన్వేషణల ఆధారంగా విద్యార్థి స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇచ్చే శిశుకేంద్రీకృత పద్ధతిలో అభ్యసనం జరగాలి.
  - వీలైనంత మేరకు పిల్లల మాతృభాషా మాధ్యమం ద్వారానే విద్యాబోధన జరగాలి.
  - భయం లేకుండా విద్యార్థి స్వేచ్ఛగా తన అభిప్రాయాలను వ్యక్తీకరించగల వాతావరణాన్ని కల్పించాలి.
  - సమగ్రం, నిరంతరం అయిన మూల్యాంకన సాధనాల ద్వారా పిల్లల జ్ఞానం, అవగాహన, శక్తియుక్తుల వినియోగాన్ని అంచనా వేయాలి.

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికిగాను రాష్ట్ర విద్యా శిక్షణా పరిశోధన సంస్థ (SCERT) ఈ విషయాలపై (విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం) విద్యా విషయక సాధికార సంస్థ.
- నిర్ధారించిన విద్యా ప్రమాణాల సాధనకు అనుకూలంగా ప్రమాణిక రూపొందించుకోవాలి. దాని ప్రకారం బోధనభ్యసన సామాగ్రిని తయారు చేసుకొని వినియోగిస్తూ బోధనభ్యసన ప్రక్రియలను నిర్వహించాలి.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## సెప్టెంబర్ - 2012



### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- 05.09.2012 రోజు గురుపూజోత్సవం నిర్వహించాలి.
- సెప్టెంబర్ మాసంలో పూర్తయిన పాఠాల ఆధారంగా రెండవ ఫార్మేటివ్ మూల్యాంకనం (FA2) కోసం సిసిఇ రిజిష్టర్‌లో పిల్లల ప్రగతిని నమోదు చేసి ప్రగతి పత్రాలు పూరించాలి.
- 30.9.2012 నాటికి డైస్ ఫారాలను పూర్తి చేసి మండల విద్యాధికారిని సమర్పించాలి.
- మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం కోసం కాంప్లెక్స్ సమావేశంలో ప్రశ్నాపత్రాల గురించి, విద్యాప్రమాణాల ఆధారంగా తరగతి వారీగా, విషయాల వారీగా రూపొందించడం కోసం చర్చించాలి.
- 29.09.2012న తల్లిదండ్రులు, యస్.యం.సి సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిని తెలియజేయాలి, ప్రదర్శింపజేయాలి.
- 'విందాం-నేర్చుకుందాం' రేడియో కార్యక్రమాన్ని కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతుల వారీగా వినిపించాలి.
- దూరవిద్య ద్వారా టి.వి. పాఠ్యాంశాలను పిల్లలకు చూపాలి.
- CAL అభ్యసనంలో పిల్లలు పాల్గొనేలా చూడాలి.
- పిల్లలందరూ తమ అభ్యసన అనుభవాలు, ప్రతిస్పందనలతో డైరీ రాసేలా చూడాలి.

**పనిదినాలు : 23 రోజులు**

### సెప్టెంబర్ - 2012 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 9. ఈక<br>10. దండ<br>11. గంట | 8. బావ బావ పన్నీరు<br>9. వచ్చే వచ్చే... | 7. సహకారం (8)<br>8. ఆరోగ్యమే మహాభాగ్యం (8) | 8.తోడేలు గర్వం (8)<br>9.సెలవు దరఖాస్తు (8)<br>10.బుర్గుల రామకృష్ణారావు (7) | 8. దురాశ (కథ) (8)<br>9. మానవసేవ (8)<br>10. ఆంధ్రకేసరి (7) |
| ఇంగ్లీష్ | 1. Ammu's School | 1. My Village fair | 1. The Mouse and the Pencil | 1. The Saint for Supper<br>Work Sheet – 4 | Gift to Father<br>Unit-IV, Work Book |
| గణితం | 9కి మించని కూడికలు (13)<br>9 వరకు తీసివేతలు (10) | కూడికలు (10)<br>స్థానమార్పిడి కూడికలు (13) | కూడిక (7)<br>తీసివేత (9) | భాగహారం, భాజనీయతా సూత్రాలు<br>గుణిజాలు, కారణాంకాలు,<br>సరి, బేసి సంఖ్యలు (23) | భాజనీయతా సూత్రాలు (10)<br>భిన్నాలు (13) |
| పరిసరాల విజ్ఞానం | 7. మొక్కలు (20)<br>• మనచుట్టూ ఉన్న మొక్కలు • ఇంట్లో పెంచుకునే మొక్కలు • కూరగాయలు • పండ్లు | 8. మొక్కలు (10)<br>• పూలు, పండ్లు, కూరగాయలు • రకరకాల ఆకులు • మనం పండ్లను ఎలా తింటాం? | 4.మొక్కలు మరియు జంతువులు<br>10.మనభూమి | 4.మొక్కలు మరియు జంతువులు | 4.మొక్కలు మరియు జంతువులు<br>11.ప్రపంచ శీతోష్ణస్థితి |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య |
| సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |

### సెప్టెంబర్ - తరగతి వారీగా, విషయవారీగా ఫార్మాటివ్ మూల్యాంకనం ($FA_2$)లో విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం




1వ తరగతి




2వ తరగతి




3వ తరగతి




4వ తరగతి

### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- 1, 3 శనివారాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి.
- వరుసగా 3 – 5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- అసైన్‌మెంట్‌లో భాగంగా విషయవారీగా, తరగతి వారీగా ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి. సమీక్షించాలి.
- మూడు రోజులకు ఒకసారి మాస్‌డ్రిల్ చేయించాలి.
- ఒకటి, రెండు, మూడు తరగతుల్లో అదనపు అభ్యసనం కోసం స్నేహబాల కార్డులను పాఠ్యపుస్తక బోధనభ్యసన ప్రక్రియల అనంతరం పిల్లలకు ఇచ్చి వాటిలోని కృత్యాలను నిర్వహింపజేయాలి. తద్వారా విద్యాప్రమాణాలను సాధింపజేయాలి.




5వ తరగతి

**తెలుసుకోవాలనే కోరిక విషయాలను శోధించడానికి పురికొల్పుతుంది**

# కంప్యూటర్ ఆధారిత అభ్యసనం (Computer Aided Learning - CAL)

**పిల్లలు కంప్యూటర్ సహాయంతో వివిధ విషయాలను అభ్యసించే కార్యక్రమాన్ని 'కంప్యూటర్ ఆధారిత అభ్యసనం' అంటారు.**

- పాఠశాలలోని 3, 4, 5వ తరగతుల విద్యార్థులను ఉ.9 గం॥ నుండి 11 గం॥ల వరకు కనీసం తరగతికి వారానికి రెండు పీరియడ్లు వచ్చేటట్లుగా కాల నిర్ణయ పట్టికను రూపొందించుకోవాలి.
- పిల్లలు అభ్యసించడం కోసం రాజీవ్ విద్యామిషన్ (సర్వశిక్షాఅభియాన్) అవసరమయిన సి.డి.లు అందజేసింది. వాటిని వినియోగించుకోవాలి.
- కాలనిర్ణయ పట్టికలో ఏ తరగతి పిల్లలు ఏ సమయంలో కంప్యూటర్ ల్యాబ్‌లో పాల్గొనాలో స్పష్టంగా ప్రదర్శించాలి.

## విందాం నేర్చుకుందాం - రేడియో కార్యక్రమాలు

- రేడియో పాఠాల ద్వారా గుణాత్మకతను సాధించే యత్నాల్లో భాగంగా రాజీవ్ విద్యామిషన్ (సర్వశిక్షా అభియాన్) ప్రాథమిక, ప్రాథమికోన్నత తరగతుల సబ్జెక్టులలోని ముఖ్యభావనలను గుర్తించి నిష్ణాతులైన తరగతి ఉపాధ్యాయులచే రేడియో పాఠాలను రూపొందించింది. వీటిలో పాటలు, బుర్రకథలు, చెక్కభజనలు, నాటికలు, హాస్యోక్తులు, అద్భుతకథలు మొదలైనవి ఉన్నాయి.
- రేడియో పాఠానికి ముందు ఉపాధ్యాయుడు ఆ పాఠం గురించి పరిచయం చేయాలి. అలాగే రేడియో పాఠం విన్న తరువాత పాఠ్యాంనంతర కృత్యాలు చేయించాలి. పిల్లలతో చర్చించాలి. వారి సందేహాలను నివృత్తి చేయాలి.
- ఈ విద్యా సంవత్సరంలో జులై నుండి 3,4,5 తరగతులకు ప్రతి సోమ, బుధ వారాలలో పరస్పర చర్య, రేడియో కార్యక్రమాలు (ఇంటర్యాక్టివ్ రేడియో ఇన్‌స్ట్రక్షన్) ప్రసారం చేయడం జరుగుతోంది.
- 2012-13 విద్యా సంవత్సరంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత రేడియో పాఠాల ప్రసార వివరాలు

### ఈ విద్యా సంవత్సరంలో ప్రాథమిక తరగతుల రేడియో పాఠాల ప్రసార వివరాలు

| క్ర.స. | ప్రసార సమయం | తరగతులు | ప్రసారం చేసే రోజులు | మాధ్యమం |
|---|---|---|---|---|
| 1. | ఉ॥గం॥ 11-15 నుండి 11.45 ని॥ల వరకు | 3,4,5 తరగతులు ప్రాథమిక | మంగళవారం, గురువారం | తెలుగు |
| 2. | ఉ॥గం॥ 11-15 నుండి గం॥11.45 ని॥ల వరకు | ఉపాధ్యాయులకు | శుక్రవారం | తెలుగు |
| 3. | ఉ॥గం॥ 11-15 నుండి గం॥11.45 ని॥ల వరకు | 3,5 తరగతులకు | సోమ, బుధ వారాలలో IRI రేడియో కార్యక్రమాలు | తెలుగు IRI |
| 4. | ఉ॥గం॥ 11-45 నుండి గం॥12.00 ని॥ల వరకు | 6, 7, 8 తరగతులకు | సోమవారం నుండి శుక్రవారం వరకు | 'మీనా' రేడియో కార్యక్రమం |
| 5. | ఉ॥గం॥ 10-35 నుండి గం॥11.15 ని॥ల వరకు | 4, 5 తరగతులకు | మంగళవారం | ఉర్దూ IRI |
| 6. | ఉ॥గం॥ 11-00 నుండి గం.11.15 ని॥ల వరకు | 3,4,5 తరగతులకు | బుధవారం | ఉర్దూ |

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

# అక్టోబర్ - 2012

## ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- 02.10.2012 గాంధీ జయంతి నిర్వహించాలి.
- 15.10.2012 నుండి 26.10.2012 వరకు మొదటి టర్మ్ సెలవులు
- 09.10.2012 నుండి 12.10.2012 వరకు మొదటి సంగ్రహణాత్మక మూల్యాంకనం ($SA_1$) ను CCEలో భాగంగా నిర్వహించాలి.
- 30.10.2012న తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి పిల్లల ప్రగతిని తెలియజేయాలి. ప్రగతి పత్రాలను పంపిణీ చేయాలి.
- 29.10.2012 మొదటి సంగ్రహణాత్మక పరీక్ష ద్వారా ప్రగతి వివరాలు CCE రిజిష్టర్‌లో నమోదు చేయాలి.
- పిల్లలందరూ తమ అభ్యసన అనుభవాలు, ప్రతిస్పందనలతో డైరీ రాసేలా చూడాలి.



**పనిదినాలు : 13 రోజులు**

## అక్టోబర్ - 2012 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 12. ఆట 13. మంచం<br>14. ఊయల | 10. గువ్వకు ముక్కెర<br>11. ముత్యాల చెమ్మచెక్క | 9. మన పండుగలు (8)<br>• కాకుల లెక్క (1) | 11.గోదావరి (ఆత్మకథ) | బమ్మెర పోతన |
| ఇంగ్లీష్ | 1. Ammu and Her Friend at Her School | 1. Snoopy Comes to School | 1. Deepavali | Jigoro and the Judo<br>Work Sheet-V | Good Habits<br>Workbook - Unit-V |
| గణితం | 10 నుండి 20 వరకు<br>సంఖ్యలు (13) | తీసివేతలు (6)<br>స్థానమార్పిడి తీసివేతలు (7) | కూడిక, తీసివేతల ఉపయోగం (7)<br>గుణకారం (2) | కొలతలు; పొడవు, బరువు (13) | భిన్నాలు (13) |
| పరిసరాల విజ్ఞానం | 8. మన ఆహారం (10)<br>• రోజూ తినే ఆహారం<br>• నాకు ఇష్టమైన ఆహారం | 9. మన ఆహారం (10)<br>• ప్రత్యేక సందర్భాలలో తినే ఆహారం<br>• మధ్యాహ్న భోజనం | 5.మనఆహారం<br>12.మానవుని జీవన క్రమంలో వచ్చిన మార్పులు | 13.భారతదేశ చరిత్ర-సంస్కృతి | 12.మన ప్రభుత్వం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య |
| సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |

## అక్టోబర్ - తరగతి వారీగా, విషయవారీగా సంగ్రహణాత్మక మూల్యాంకనం ($SA_1$)లో విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం




1వ తరగతి




2వ తరగతి




3వ తరగతి




4వ తరగతి

### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- 1, 3 శనివారాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి.
- వరుసగా 3 - 5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- అసైన్‌మెంట్‌లో భాగంగా విషయవారీగా, తరగతి వారీగా ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి. సమీక్షించాలి.
- మూడు రోజులకు ఒకసారి మాస్‌డ్రిల్ చేయించాలి.
- ఒకటి, రెండు, మూడు తరగతుల్లో అదనపు అభ్యసనం కోసం స్నేహబాల కార్డులను పాఠ్యపుస్తక బోధనభ్యసన ప్రక్రియల అనంతరం పిల్లలకు ఇచ్చి వాటిలోని కృత్యాలను నిర్వహింపజేయాలి. తద్వారా విద్యాప్రమాణాలను సాధింపజేయాలి.




5వ తరగతి

**తెలుసుకోవాలనే కోరిక విషయాలను శోధించడానికి పురికొల్పుతుంది**

# CCE - ఆవశ్యకత - అమలు

**మూల్యాంకనం అంటే ఏమిటి?**

- మూల్యాంకనం అంటే నిర్ణయించడం లేదా నిర్ణయాలు గైకొనడం. లేదా నిర్ణయానికి రావడం అని భావిస్తుంటాం.

**మదింపు అంటే ఏమిటి?**

- మూల్యాంకనం కంటే ముందు జరిగే ప్రక్రియ లేదా కార్యకలాపాలుగా భావించవచ్చు. మదింపు సరిగా ఉంటేనే మూల్యాంకనం శాస్త్రీయంగా ఉంటుంది.

**నిరంతర సమగ్ర మూల్యాంకనం :**

- విద్యా ప్రణాళిక బోధనాభ్యసన ప్రక్రియలకు ఎంత ప్రాధాన్యతనిస్తుందో పిల్లల ప్రగతిని సమగ్రంగా పరిశీలించడానికి కూడా అంతే ప్రాధాన్యతనిస్తుంది.
- దీనితో పాటు పాఠశాలలో నిర్వహించే మూల్యాంకనం పిల్లల జ్ఞాన నిర్మాణ సామర్థ్యంతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని కూడా పరిశీలించేదిగా ఉండాలి. ఇది పాఠ్య, సహపాఠ్యాంశాలు రెండింటికీ వర్తిస్తుంది.

**నిరంతరం అనగా :**

- నిరంతరం తరగతిగది లోపల, తరగతిగది బయట పిల్లల శారీరక మానసిక వికాసాలను తరచుగా ఒక క్రమపద్ధతిలో పరిశీలిస్తున్నామని తెలియకుండానే పరిశీలించడం.
- నిరంతరం అనగా బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణా సమయంలో కూడా పిల్లల్ని పరిశీలించడం, అంచనావేయడం.

**సమగ్రం అనగా :**

- 'సమగ్రం' అనగా విద్యాప్రణాళికలో నిర్వహించిన పాఠ్య, పాఠ్యేతర అంశాలను విడివిడిగా చూడకుండా రెండింటికీ సమాన ప్రాధాన్యతను ఇవ్వడం. అనగా భాషలు గణితం, సైన్సు, సాంఘికం వంటి సబ్జెక్టులతోపాటు కళలు, పని, విలువలు, ఆరోగ్యం, జీవననైపుణ్యాలు మొదలైన వాటిని కూడా సబ్జెక్టులుగా పరిగణించడం.

**పిల్లల సమగ్ర అభివృద్ధి అంటే ఏమిటి?**

- విద్య ద్వారా పిల్లలలో సంపూర్ణ వికాసం సాధించాలన్నది విద్య లక్ష్యం అయినపుడు సమగ్ర అభివృద్ధి అంటే ఏమిటో అర్థం చేసుకోవడం అవసరం.
- పిల్లల శారీరక, మానసిక ఉద్వేగ, సాంఘిక, నైతిక వికాసాలు కలిగించడమే పిల్లల సమగ్ర వికాసంగా భావించాలి. పిల్లల్లో జ్ఞానం, నైపుణ్యాలు, సామర్థ్యాలు, విలువలు పెంపొందించాలి.

**నిర్మాణాత్మక (ఫార్మేటివ్) మూల్యాంకనం**

- పరీక్షల ద్వారా కాకుండా పిల్లల్ని భయరహిత వాతావరణంలో అంచనా వేసే విధానం, పిల్లలు నేర్చుకునే సమయంలో, అభ్యాసం చేస్తున్న సమయంలో పరిశీలించడం ద్వారా, ప్రశ్నించడం ద్వారా, చర్చించడం ద్వారా, పిల్లల పనులు, ప్రదర్శనలు మొదలగు వాటి ద్వారా ఎప్పటికప్పుడు పిల్లల ప్రగతిని అంచనా వేస్తూ వారి అభివృద్ధికి తోడ్పడే మూల్యాంకనాన్ని నిర్మాణాత్మక (ఫార్మేటివ్) మూల్యాంకనంగా భావించవచ్చు.

**సంగ్రహణాత్మక (సమ్మేటివ్) మూల్యాంకనం**

- నిర్దిష్ట కాలంలో నిర్ధారించిన అంశాలు/ సామర్థ్యాలను ఎంతమంది పిల్లలు సాధించగలిగారో తెలుసుకోడానికి లేదా నిర్ధారించిన సామర్థ్యాలను ఒక విద్యార్థి ఎంత మేరకు సాధించగలిగాడో తెలుసుకోవడానికి జరిపే మూల్యాంకనం. సాధారణంగా మౌఖిక లేదా రాత పరీక్షల రూపంలో ప్రణాళికాబద్ధంగా దీన్ని నిర్వహిస్తారు.

ఉదా : అర్థ సంవత్సర పరీక్షలు ($SA_1$), వార్షిక పరీక్షలు ($SA_2$)

**పిల్లల సర్వతోముఖాభివృద్ధి - పాఠ్యవిషయాలు ప్రాథమిక స్థాయి**

| | | | | |
|---|---|---|---|---|
| 1. ప్రథమ భాష (మాతృభాష) | 2. గణితం | 3. పరిసరాల విజ్ఞానం | 4. ఆంగ్లం | 5. కళావిద్య |
| 6. వ్యాయామ విద్య | 7. సంగీతం, నాట్యం | 8. పని విద్య | 9. నైతిక విద్య | 10. ఆరోగ్యవిద్య |

**ఎలిమెంటరీ విద్య**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1. ప్రథమభాష (మాతృభాష) | 2. గణితం | 3. ద్వితీయభాష | 4. ఆంగ్లం | 5. విజ్ఞానశాస్త్రం | 6. సాంఘికశాస్త్రం | 7. ఆరోగ్యవిద్య |
| 8. వ్యాయామ విద్య | 9. సంగీతం, నాట్యం | 10. పనివిద్య | 11. నైతికవిద్య | 12. కళావిద్య | 13. సాంకేతికవిద్య | |

**వేటిని మూల్యాంకనం చేయాలి :** విషయాల వారిగా నిర్దేశించుకున్న విద్యా ప్రమాణాలను సాధించేటట్లుగా (Achievement of Academic Standards ) మూల్యాంకనం చేయాలి.

**ఎప్పుడెప్పుడు మూల్యాకనం చేయాలి :** ప్రారంభ పరీక్ష జూన్ నెలలో నిర్వహించాలి. పిల్లల స్థాయిని గుర్తించి తగిన చర్యలు చేపట్టాలి.

| నిర్మాణాత్మక మూల్యాంకనం | |
|---|---|
| జూలై | $FA_1$ |
| సెప్టెంబర్ | $FA_2$ |
| డిసెంబర్ | $FA_3$ |
| ఫిబ్రవరి | $FA_4$ |

| సంగ్రహణాత్మక మూల్యాంకనం | |
|---|---|
| అక్టోబర్ | $SA_1$ |
| ఏప్రిల్ | $SA_2$ |

**సాధనాలు :** పరిశీలన, ప్రశ్నించడం, జట్టుపని, పోర్ట్‌పోలియో, అనెక్‌డోట్స్, ప్రయోగాలు, చెక్‌లిస్ట్, క్విజ్, రేటింగ్‌స్కేలు, ఇంటర్వ్యూ, ప్రాజెక్టుపని, ఇంటిపనులు, ప్రదర్శనలు మొ॥ ప్రాజెక్టులలో పరిసరాల విజ్ఞానానికి సంబంధించినవి తప్పక ఉండాలి.

**ఆధారాలు :** ఉపాధ్యాయుని డైరీ (ప్రణాళిక ప్రతిస్పందనలు రాసేది), పిల్లల డైరీ, నోటు పుస్తకాలు, పోర్ట్‌ఫోలియోలు, అనెగ్డోట్స్, స్కోరింగ్‌షీట్స్, ప్రాజెక్టు రిపోర్టులు, జట్టులో చేసిన కృత్యపత్రాలు, ప్రయోగరిపోర్టులు, జవాబుపత్రాలు, పాఠ్యపుస్తకాలు మొదలగునవి.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## నవంబర్ - 2012



### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- 1.11.2012న రాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించాలి.
- 11-11-2012 రోజున మౌలాన అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవాన్ని జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించాలి. ఈ సందర్భంగా పిల్లలకు వకృత్వ, వ్యాసరచన పోటీలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, గ్రామంలో ర్యాలీలు మొదలగునవి నిర్వహించడం ద్వారా అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను గుర్తించేలా చేయాలి.
- 14.11.2012 బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు. ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వాలి.
- 19.11.2012న జాతీయ సమైక్యతా దినోత్సవం నిర్వహించాలి.
- జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థులను పంపాలి.
- 2012 పూర్తయిన పాఠాల ఆధారంగా CCE రిజిష్టరులో పిల్లల ప్రగతిని నమోదు చేయాలి.
- పిల్లలందరూ తమ అభ్యసన అనుభవాలు, ప్రతిస్పందనలతో డైరీ రాసేలా చూడాలి.

**పనిదినాలు : 24 రోజులు**

### నవంబర్ - 2012 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 15. కాకరకాయ<br>16. కిరీటం<br>17. ఆకుకూరలు 18. ఇటుక | 12. సబ్బు<br>13. రత్తయ్య-జగ్గయ్య<br>14. రింగు రింగు బిళ్ళ | 10. మా ఆటలు (8)<br>• వింతలోకం (1)<br>11. లడ్డూ బాధ (8) | 12.సహజీవనం, | 12.నీతి పద్యాలు, |
| ఇంగ్లీష్ | **1. Things I Do** | **1. Rain - Rain – Here is your coin** | **1. Tree The divine Bliss** | Nainital-The paradise city | Helen Keller |
| గణితం | తీసివేత (సంఖ్యలు 10 నుండి 20 వరకు)<br>సున్న (0) భావన | గుణకారం | భాగహారం,<br>గుణిజాలు-కారణాంకాలు, | కాలం, | దశాంశాలు |
| పరిసరాల విజ్ఞానం | 9. దుస్తులు (10)<br>• రోజు వేసుకునే దుస్తులు • ప్రత్యేక సందర్భాల్లో వేసుకునే దుస్తులు • నాకిష్టమైన దుస్తులు<br>10. నివాసాలు (10)<br>• ఇంటిలోని సౌకర్యాలు • చుట్టుపక్కల ఇళ్లు | 10.దుస్తులు (10)<br>• నా బట్టల్ని నేను ఉతుకుంటాను<br>• నా గుండీలు నేనే కుంటుకుంటాను.<br>11.నివాసాలు (10)<br>• పరిశుభ్రత • ఇంట్లో ఉండే జంతువులు | 6.మన నివాసం (6.1-6.2)<br>11.మనరాష్ట్రం-ఉనికి | 5.మన ఆహారం (5.1-5.4)<br>10. మనభూమి-ఆకాశం | 5.మన ఆహారం (5.1-5.5) |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య |
| సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |

### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- 1, 3 శనివారాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి.
- పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి.
- బాలల సంఘాలను సమీక్షించాలి
- ఉపాధ్యాయులందరూ స్కూలు కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకావాలి.
- వరుసగా 3-5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్ళకు వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం - నేర్చుకుందాం' రేడియో పాఠాలను కాల నిర్ణయ పట్టిక ప్రకారం తరగతి వారీగా వినిపించాలి.
- బి, సి గ్రూపు పిల్లల ప్రగతిని పరిశీలించి ప్రత్యేక కృత్యాలు నిర్వహించాలి.
- కంప్యూటర్లు ఉన్న పాఠశాలలో కంప్యూటర్ అధారిత అభ్యసనం అమలు జరిగేలా చూడాలి.
- నెలకు నిర్ధారించిన ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలు పరచాలి సమీక్షించాలి.
- విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయించాలి.
- మూడు రోజులకు ఒకసారి మాస్‌డ్రిల్ చేయించాలి.
- 1, 2, 3 తరగతుల్లో అదనపు అభ్యసనం కోసం స్నేహబాలకార్డులను పాఠ్యపుస్తక బోధనాభ్యసన ప్రక్రియల అనంతరం పిల్లలకు ఇచ్చి వాటిలోని కృత్యాలను నిర్వహింపచేయాలి. తద్వారా విద్యాప్రమాణాలను సాధింపజేయాలి.

**జ్ఞానితో ఒకసారి సంభాషణ నెలరోజులు పుస్తకాలు చదవడంతో సమానం**

# పాఠశాల యాజమాన్య కమిటీలు

విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం పాఠశాల నిర్వహణ బాధ్యత ముగ్గురిది. అవి ప్రభుత్వం, సంబంధిత సాధికార లోకల్‌బాడి మరియు పాఠశాల యాజమాన్య కమిటీ.

విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీలను ఏర్పాటుచేశారు. ఆవాసప్రాంతంలో ఉన్న బడిఈడు పిల్లలందరూ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను పొందేందుకు పాఠశాల యాజమాన్య కమిటీ ఎంతగానో తోడ్పడుతుంది. పాఠశాల నిర్వహణలోనూ, వనరుల కల్పనలోనూ పాఠశాలకు సహకరించడం ద్వారా పాఠశాల యాజమాన్య కమిటీలు పాఠశాలల ప్రగతికి ఎంతగానో తోడ్పడతాయి. పాఠశాల యాజమాన్య కమిటీ ప్రాధాన్యతాంశాలు.

- నెలకొకసారి సమావేశమై పాఠశాల పనితీరును సమీక్షించి విద్యాకార్యక్రమాల అమలుకు తగు సూచనలు చేయడం.
- పిల్లల గైర్హాజరును తగ్గించేందుకు తగిన చర్యలు చేపట్టడం
- పాఠశాలకు రాని పిల్లల తల్లిదండ్రులతో సంప్రదించి వారు ప్రతిరోజు సరిగా హాజరయ్యేలా చూడడం.
- ఉపాధ్యాయుల హాజరు, పనితీరును సమీక్షించి గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులకు సహకరించడం.
- పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించడం.
- పాఠశాల వార్షిక ఆదాయం స్కూలు గ్రాంటులు, ఖర్చుల వివరాలను సమీక్షించడం.
- పాఠశాలకు వచ్చిన నిధుల సద్వినియోగానికి అవసరమైన తీర్మానాలు చేయడం.
- చార్టెడ్ అకౌంటెంట్/ లోకల్ ఫండ్ ఆడిటర్/ సహకార శాఖ ఆడిటర్ ద్వారా పాఠశాల ఖాతాలను ఆడిట్ చేయించడం.
- ప్రభుత్వ ఆదేశాలననుసరించి అవసరమైన సందర్భాలలో విద్యావాలంటీర్లను ఎంపిక చేసి నియమించడం.
- పిల్లల ప్రగతిని సమీక్షించడం, అభ్యసనా సామర్థ్యాలు పెంపొందించడానికి ఉపాధ్యాయులకు సహకరించడం.

పాఠశాల పురోగతికి సమాజ భాగస్వామ్యం అవసరం. సామాజిక వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలంటే పాఠశాల సమాజంతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోవాలి. ఇందులో పాఠశాల యాజమాన్య కమిటీలు బడికి సమాజానికి మధ్య వారధిగా నిలుస్తాయి.

### పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశంలో చర్చనీయాంశాలు

- విద్యార్థుల సామర్థ్యాల ప్రదర్శన
- ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు
- మధ్యాహ్న భోజన పథకం అమలు
- పాఠశాల నిధుల వినియోగం

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## డిసెంబర్ - 2012

### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- నవంబర్, డిసెంబర్ మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధారంగా మూడవ ఫార్మాటివ్ మూల్యాంకనం $(FA_3)$ కోసం CCE రిజిష్టర్‌లో పిల్లల ప్రగతిని నమోదు చేయాలి.
- 3.12.2012 కాలుష్య వ్యతిరేక దినం నిర్వహించాలి..
- 15.12.2012 సృజనోత్సవం నిర్వహించి పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను సేకరించాలి.
- పిల్లలందరూ తమ అభ్యసన అనుభవాలు, ప్రతిస్పందనలతో డైరీ రాసేలా చూడాలి.
- దూర విద్యా విధానం ద్వారా "టి.వి" పాఠ్యాంశాలను పిల్లలకు చూపడం, చర్చ నిర్వహించడం.
- 24.12.2012 నుండి 02.01.2013 వరకు మిషనరి పాఠశాలలకు సెలవులు.



**పనిదినాలు : 24/17 రోజులు**

**డిసెంబర్ - 2012 సిలబస్**

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 19. ఎలుక-ఏనుగు 20.ఔటు<br>21. చందమామరావే<br>22. కోతిబావ | 15. జెండా పండుగ<br>16. కుందేలు తెలివి<br>17. కోడి పిల్ల | 12. గాలిపటం (10)<br>13. కోతి-పెన్సిల్ (10) | 14. వరంగల్ (10)<br>15. సుభాషితాలు (10) | 14. చార్మినార్ |
| ఇంగ్లీష్ | At the Zoo | Here is Your Coin!<br>My Wish! | Mary and the Three Bears | The Story of Bakaura<br>work Sheet VII | The Lost Ring<br>W. Book unit - VIII |
| గణితం | 20 నుండి 100 వరకు<br>సంఖ్యలు (24) | భాగహారం (8)<br>పొడవు (8), బరువు (8) | భాగహారం (12)<br>కొలతలు (11) | ద్రవ్యమానం (24) | అంకగణితం, ఏకవస్తుపద్ధతి<br>నిష్పత్తి, శాతాలు (24) |
| పరిసరాల విజ్ఞానం | 11. నీరు • నీటిని ఎందుకు ఉపయోగిస్తాం.<br>• నీటిని నిలువచేసే పాత్రలు | 12. నీరు (10)<br>• నీరు ఎక్కడి నుండి తెచ్చుకుంటారు?<br>• పాఠశాల-నీటి వనరులు<br>• నీటిని నిలువ జేసే పద్ధతులు. | 8. నీరు | 6. మన నివాసం | 6. మన నివాసం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య |
| సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం | సంగీతం, నాట్యం |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |

### డిసెంబర్ - తరగతి వారీగా, విషయవారీగా ఫార్మాటివ్ మూల్యాంకనం $(FA_3)$లో విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం




1వ తరగతి




2వ తరగతి




3వ తరగతి




4వ తరగతి

### ఈ మాసంలో చేయాల్సిన కార్య క్రమాలు

- 1, 3 శనివారాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి.
- పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి.
- బాలల సంఘాలను సమీక్షించాలి.
- వరుసగా 3 - 5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం - నేర్చుకుందాం' రేడియో పాఠాలను కాల నిర్ణయ పట్టిక ప్రకారం తరగతి వారీగా వినిపించాలి.
- కంప్యూటర్లు ఉన్న పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత అభ్యసనం అమలు జరిగేలా చూడాలి.
- నెలకు నిర్ధారించిన ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి. సమీక్షించాలి.
- 1, 2, 3 తరగతులకు అదనపు అభ్యసనం కోసం స్నేహబాల కార్డులను ఉపయోగించాలి.




5వ తరగతి

**పాఠశాల యాజమాన్య సంఘాలు పాఠశాలల వికాసానికి సోపానాలు!**

# స్కూల్ కాంప్లెక్సు సమావేశాలు - నిర్వహణ

పాఠశాల విద్యాశాఖలో ఉపాధ్యాయుల వృత్తి సామర్థ్యాలు పెంపొందింపజేయడానికి, పాఠశాలల్లో గుణాత్మక విద్యను అందించడానికి వీలుగా ఉపయోగపడే వనరులు కేంద్రంగా అనుభవాల పంపిణీ వేదికగా స్కూల్ కాంప్లెక్స్‌లను మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 10 పాఠశాలలకు ఒక స్కూల్ కాంప్లెక్సు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. స్కూల్ కాంప్లెక్స్ కేంద్రంగా ఉన్న పాఠశాలలను 'లీడ్ స్కూల్' అంటాం. ఇది ఉన్నత పాఠశాల / ప్రాథమికోన్నత పాఠశాల అయి ఉంటుంది. ఈ లీడ్ స్కూలు తన పరిధిలోని 10 పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడానికీ, ఆయా పాఠశాలల్లో ఉన్న భౌతిక, మానవ వనరులు సద్వినియోగం అయ్యేలా బాధ్యత వహిస్తుంది.

స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తన కాంప్లెక్సులో ప్రాథమిక ఉపాధ్యాయుల మాసవారీ సమావేశాలు నిర్వహించడంతో పాటు, ప్రాథమికోన్నత స్థాయికి సబ్జెక్టు సమావేశాలు నిర్వహిస్తారు. అట్లే తన పరిధిలోని పాఠశాలలను నెలకొకసారి మానిటరింగ్ చేస్తారు. దీని ఆధారంగా స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఉపాధ్యాయుల వారీగా ప్రగతి సమీక్షలు నిర్వహిస్తారు. అట్లే ఉపాధ్యాయుల్లో పఠన సంస్కృతి పెంపొందేలా ఉపాధ్యాయ రిఫరెన్సు పుస్తకాలపైనా, విద్యావిషయక పుస్తకాలపై సమావేశంలో పుస్తకసమీక్ష చేపడ్తారు. అట్లే ప్రదర్శన పాఠాలు, అభ్యసన సామగ్రి రూపకల్పన మొదలయిన కార్యక్రమాలు చేపడ్తారు.  నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలులో భాగంగా మాసవారీగా బోధించాల్సిన పాఠాల గురించిన పాఠ్యపథకాల తయారీ, సంగ్రహణాత్మక మూల్యాంకన ప్రశ్నాపత్రాల తయారీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో నిర్వహించుకోవాలి.

మన రాష్ట్రంలో 6,970 స్కూల్ కాంప్లెక్స్‌లు ఏర్పాటయ్యాయి. ఇట్టి కాంప్లెక్స్‌లో 2012 -13 సంవత్సరంలో నిర్వహించే కాంప్లెక్స్ సమావేశ వివరాలు కింద సూచించడమైనది.

### ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి స్కూల్ కాంప్లెక్సు సమావేశాలు

### నిర్వహించాల్సిన నెలలు - 2012 - 2013

| క్ర. సంఖ్య | మాసం | ప్రాథమిక స్థాయి | ప్రాథమికోన్నత స్థాయి | | | |
|---|---|---|---|---|---|---|
| | | | 1వ వారం | 2వ వారం | 3వ వారం | 4వ వారం |
| 1. | జులై | ప్రతి నెల 3వ వారం ప్రాథమిక స్థాయి స్కూల్ కాంప్లెక్సు సమావేశాలు నిర్వహించాలి. | తెలుగు / సైన్సు | ఇంగ్లీషు | హిందీ / సోషల్ | గణితం |
| 2. | ఆగస్టు | | " | " | " | " |
| 3. | సెప్టెంబరు / అక్టోబర్ | | " | " | " | " |
| 4. | నవంబరు | | " | " | " | " |
| 5. | డిసెంబరు | | " | " | " | " |
| 6. | జనవరి | | " | " | " | " |
| 7. | ఫిబ్రవరి | | " | " | " | " |
| 8. | మార్చి | | " | " | " | " |

**గమనిక:** స్కూల్ కాంప్లెక్సు సమావేశంలో తదుపరి మాసంలో బోధించే పాఠాలకు విద్య ప్రమాణాలు, సి.సి.ఇ. దృష్టిలో పెట్టుకొని బోధన ప్రణాళికకు ఉపాధ్యాయ డైరీ రాసుకోవాలి. ఒక్కొక్క సెషన్‌లో ఒక్కొక్క సబ్జక్టును గురించి చర్చించాలి.  అవసరమైతే ప్రదర్శన పాఠాల బోధనను నిర్వహించాలి.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## జనవరి - 2013



### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలి.
- పిల్లల ప్రగతి పత్రాల పంపిణి.
- 11-1-2013 నుండి 20-1-2013 వరకు రెండ టర్మ్ సెలవులు (క్రిస్టియన్ యాజమాన్య పాఠశాలలకు మినహా)
- జనవరి మాసంలో పూర్తయిన పాఠాల ఆధారంగా పిల్లల ప్రగతిని CCE రిజిష్టర్‌లో నమోదు.
- 26-1-2013 గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల సభ నిర్వహించాలి. బాలల సంఘాల పనితీరును సమీక్షించాలి.
- జిల్లాస్థాయిలో నిర్వహించే తెలుగు, గణిత మేళా, భాషోత్సవం, పఠనోత్సవం, అభ్యసనా సామగ్రి మేళాలకు హాజరు కావడానికి ఉపాధ్యాయుడు, విద్యార్థులు సంసిద్ధులు కావాలి.

**పనిదినాలు : 18/22 రోజులు**

### జనవరి - 2013 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 23. గౌరి సైకిలు<br>24. నెమలిపింఛం<br>25. రాముడి రథం | 18. కాకి తెలివి | 14. పిల్లలమర్రి (8)<br>• తిథులు (1) | 16. రాష్ట్రజాతీయ చిహ్నాలు (వ్యాసం) | సుభాషితాలు |
| ఇంగ్లీష్ | Fruits and Vegetables | My Wish | Mary and Three Bears | Be a Scientist<br>Work Sheet - VIII | The Tribal Dance<br>Work Book. Unit - IX |
| గణితం | 100 వరకు ముందు, వెనుక, మధ్య సంఖ్యల (10)<br>ద్రవ్యం (8) | పరిమాణం (6), కాలం (6)<br>ద్రవ్యం (6) | కొలతలు (6 పీరియడ్లు) | భిన్నాలు (18) | అంకగణితం, లాభనష్టాలు (15)<br>సరాసరి, దత్తాంశ వినియోగం (10)<br>కొలతలు (3) |
| పరిసరాల విజ్ఞానం | 12. ప్రయాణం (10)<br>• వాహనాలు<br>• వాహనాల బొమ్మలు<br>• నేను చూసిన వాహనాలు | 13. వాహనాలు (10)<br>• వివిధ రకాల వాహనాలు<br>• నా ప్రయాణము | 7. గాలి,<br>11. మన ప్రభుత్వం | 7. గాలి (7.1.-7.4) | 7. గాలి (7.1)<br>13. ఆధునిక భారతదేశం |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య |
| డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 1, 3 శనివారాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి.
- పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి.
- బాలల సంఘాలను సమీక్షించాలి.
- ఉపాధ్యాయులందరూ స్కూలు కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకావాలి.
- వరుసగా 3-5 రోజులు బడికి హాజరుకాని పిల్లలు ఇళ్ళకు వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం-నేర్చుకుందాం' రేడియో పాఠాలను కాల నిర్ణయ పట్టిక ప్రకారం తరగతి వారీగా వినిపించాలి.
- బి.సి. గ్రూపు పిల్లల ప్రగతిని పరిశీలించి ప్రత్యేక కృత్యాలు నిర్వహించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి - సమీక్షించాలి.
- మాసవారీ నివేదికలు యం.ఆర్.సి.కి అందజేయాలి.
- మూడు రోజులకు ఒకసారి మాస్‌డ్రిల్ చేయించాలి.
- మొదటి వారంలో పిల్లలకి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి.
- 1, 2, 3 తరగతులలో అదనపు అభ్యసనం కోసం స్నేహబాలకార్డులను ఉపయోగించాలి.



**ఇతరులు చేసిన తప్పుల ఆధారంగా తెలివైన వాడు తనను తాను సరిదిద్దుకుంటాడు.**

# APSCF - 2011 మౌలిక సూత్రాలు

- పిల్లలు తమకున్న సహజమైన శక్తిసామర్థ్యాల ఆధారంగా నేర్చుకునేలా దృష్టిపెట్టడం.
- పిల్లల భాష, సమాజంలోని వివిధ రకాలైన జ్ఞాన వ్యవస్థలను గౌరవించడం, వాటిని అభ్యసనంలో వినియోగించడం.
- జ్ఞానమంటే సమాచారం కాదు. వ్యవస్థీకరించిన సమాచారం జ్ఞానమౌతుంది. వ్యవస్థీకరించడమంటే పిల్లలు తమకున్న అనుభవాలు, శక్తిసామర్థ్యాలు, ఆలోచనలతో జ్ఞానాన్ని నిర్మించుకోవడం. ఈ జ్ఞానాన్ని బడి బయటి జీవితంతో, తదుపరి అభ్యసనంతో అనుసంధానం చేయడం.
- బట్టీ విధానాలకు స్వస్తిపలకడం. వీటి స్థానాల్లో పిల్లలకు వారి ఉపాధ్యాయులకు లేక పరిసరాలలో జరిగే పరస్పర చర్యలు (Interactions), ప్రాజెక్టు పనులు, అన్వేషణలు (Explorations), ప్రయోగాలు, విశ్లేషణలు వంటి పద్ధతుల ద్వారా పిల్లలు అర్థవంతంగా నేర్చుకోవడం.
- నేర్చుకోవడాన్ని పాఠ్యపుస్తకాలకే పరిమితం చేయకుండా పిల్లల సమగ్ర అభివృద్ధికోసం విద్యాప్రణాళిక అవకాశాలు కల్పించడం. ఇందుకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను ఆధునీకరించడం.
- నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని (Continuous Comprehensive Evaluation ) అమలు చేయడం ద్వారా పరీక్షలను సరళీకరించడం, బోధనాభ్యసన ప్రక్రియల్లో మూల్యాంకనాన్ని అంతర్భాగం చేయడం. పిల్లలు ఎంత నేర్చుకున్నారని తెలుసుకోవడానికి బదులు ఎలా నేర్చుకుంటున్నారు? వారిని ఎలా అభివృద్ధిపరచడం అనే దానిపై దృష్టిపెట్టడం (Assessment for learning).
- పాఠ్యప్రణాళికలోని విభిన్న అంశాలను సమ్మిళితం చేస్తూ అర్థవంతంగా నేర్చుకోవడానికి వీలుగా విమర్శనాత్మక మరియు సామాజిక నిర్మాణాత్మక (Social Constructivism) విధానాలను తులనాత్మక / విమర్శనాత్మక (Critical Pedagogy) బోధనా విధానాల ఆధారంగా బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించడం.
- పిల్లల నేపథ్యం, సంస్కృతి, అనుభవాలు, స్థానిక అంశాలకు తరగతిగదిలో ప్రాధాన్యత కల్పించడం.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## ఫిబ్రవరి - 2013

## ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- జనవరి, ఫిబ్రవరి మాసాల్లో పూర్తయిన పాఠాల ఆధారంగా ($FA_4$) నాల్గవ ఫార్మాటివ్ మూల్యాంకనం గురించి పిల్లల ప్రగతి నమోదు చేయాలి.
- 28-2-2013న సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించే విజ్ఞాన మేళాకు పిల్లలు, ఉపాధ్యాయులు సిద్ధం కావాలి.
- 1, 3 శనివారాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి.
- పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి.
- బాలల సంఘాలను సమీక్షించాలి.



**పనిదినాలు : 23 రోజులు**

## ఫిబ్రవరి - 2013 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | 26. తాళంచెవి<br>27. మేఘాలు<br>28. పొడుపు కథలు | 19. తెలుగు నెలలు<br>20. ఆణిముత్యాలు | 15. చెట్టుకోరిక (8)<br>• బంగారుపాప (1)<br>16. ఆణిముత్యాలు (10) | 17. పొడుపు (కథ)<br>18. సామెతలు - పొడుపు కథలు | చుక్కల్లో చంద్రుడు<br>గణతంత్ర దినోత్సవం |
| ఇంగ్లీష్ | **Princes Tomato's marriage** | **What is my name?** | **The Animals School** | Sarojini Naidu<br>Work Sheet - IX | The Four Friend's<br>Sania Mirza<br>W. Book - Unit -X |
| గణితం | కాలం (13) • పొడవు<br>• బరువు పరిమాణం (10) | ఆకారాలు (12)<br>నమోదు చేయడం (11) | కాలం పేజి. నం. (13)<br>నిత్యజీవితంలో గణితం పేజి. నం (6) | జ్యామితి (23) | కొలతలు (23) |
| పరిసరాల విజ్ఞానం | 13. మంచి అలవాట్లు (10)<br>• నేనొకమంచి అమ్మాయిని, అబ్బాయిని ఎందుకంటే • మా టీచర్‌కి నేనంటే ఇష్టం<br>14. దుకాణాలు (7)<br>• దుకాణాలలో మనం ఏం కొంటాం? | 14. మంచి అలవాట్లు (10)<br>• రోజూ పాటించే మంచి అలవాట్లు • జట్లలో పనిచేయడం<br>15. దుకాణాలు (7)<br>• రకరకాల దుకాణాలు | 13. మన ప్రభుత్వం | 8. నీరు<br>9. రవాణా సౌకర్యాలు | 8. నీరు |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య |
| డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |

## ఫిబ్రవరి - తరగతి వారీగా, విషయవారీగా ఫార్మాటివ్ మూల్యాంకనం ($FA_4$)లో విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం




1వ తరగతి




2వ తరగతి




3వ తరగతి




4వ తరగతి

## ఈ నెలలో చేయాల్సిన కార్యక్రమాలు

- ఉపాధ్యాయులందరూ స్కూలు కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకావాలి.
- పాఠశాల నిర్వహణ కనీస విధానాలు అమలు పాఠశాల గ్రేడింగ్ చార్టులు నింపాలి.
- వరుసగా 3-5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్ళకు వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం - నేర్చుకుందాం' రేడియో పాఠాలను కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతి వారీగా వినిపించాలి.
- బి.సి. గ్రూపు పిల్లల ప్రగతిని పరిశీలించి ప్రత్యేక కృత్యాలు నిర్వహించాలి.
- కంప్యూటర్లు ఉన్న పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత అభ్యసనం అమలు జరిగేలా చూడాలి.
- నెలకు నిర్ధారించిన ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి - సమీక్షించాలి.
- 1, 2, 3 తరగతులలో అదనపు అభ్యాసనం కోసం స్నేహబాల కార్డులు ఉపయోగించాలి.




5వ తరగతి

**పిల్లలను ప్రేమించడం, వారి అభిప్రాయాలను గౌరవించడం కన్నా గొప్ప బోధనా వ్యూహం లేదు.**

# జవహర్ బాల ఆరోగ్య రక్ష (JBAR)

ఆరోగ్యమే మహాభాగ్యమని మనందరికీ తెలుసు. ఆరోగ్యవంతమైన పిల్లలతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుంది. ప్రజారోగ్య విభాగంలోని వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పిల్లల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా విద్యాశాఖ చేపట్టిన చక్కని కార్యక్రమం 'జవహర్ బాల ఆరోగ్య రక్ష'. 2010 నవంబర్ 14వ తేదీ బాలల దినోత్సవం రోజున ప్రారంభమైన ఈ కార్యక్రమం రాష్ట్రంలోని లక్షలాదిమంది పిల్లల ఆరోగ్యానికి భరోసా ఇస్తూంది. సర్వశిక్ష అభియాన్ (రాజీవ్ విద్యా మిషన్) వైద్య ఆరోగ్య శాఖతో కలిసి ప్రతిష్టాత్మకంగా అమలుజరుగుతున్న ఈ కార్యక్రమంలోని విశేషాలు గమనిద్దాం.

- ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ G.O. Ms. No. 316 - ఉపాధ్యాయుల సహకారంతో పారామెడికల్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని పిల్లలందరికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం.

- స్క్రీనింగ్ పరీక్షల తరువాత 15 రోజులలోపల మండల స్థాయిలోనూ తరువాత జిల్లా స్థాయిలోనూ రెఫరల్ సమాచారాన్ని కంప్యూటరీకరించడం.

- పాఠశాల స్థాయిలో ప్రతి సంవత్సరం విద్యా పక్షోత్సవాలలో భాగంగా పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించడం. ఇందుకోసం మండల స్థాయి బృందాలను ఏర్పాటు చేసుకొని 15 రోజుల లోపల పూర్తిచేయడం.

- పరిశీలనా బృందాలను ఏర్పాటుచేసుకొని వైద్యపరీక్షల నిర్వహణను తనిఖీ చేయడం.

- అన్ని స్థాయిలలోని కమిటీలు రెండు నెలలకొకసారి సమీక్షలు జరిపి కార్యక్రమ అమలును పరిశీలించి అమలు జరిగేలా చూడడం.

- NRHM సూచనల మేరకు సమీక్షలు నిర్వహించడం.

- ఏఏ పిల్లలను ఎక్కడికి రెఫర్ చేశామో గుర్తించి మానిటరింగ్ చేస్తూ కార్యక్రమం అమలుజరిగేలా చూడాలి.

- స్వచ్ఛంద సంస్థలు, లైన్స్‌క్లబ్, NGO, కార్పోరేట్ సంస్థల నుండి అవసరమైన సహకారం తీసుకోవడం.

- దంత సంరక్షణ, కంటి సంరక్షణ, చేతులు శుభ్రంచేసుకోవడం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వార్తాపత్రికలలో తగిన ప్రచారం లభించేలా చూడడం.

- ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలందరికీ నిర్దేశిత ప్రణాళిక ప్రకారం వ్యాధినిరోధక టీకాలు ఇప్పించడం.

- మదర్సాలు, కె.జి.బి.వి. లు, ఒ.ఎస్.సి. లతో సహా అన్ని విద్యాసంస్థలల్లోని పిల్లలందరికీ డీవార్మింగ్ మాత్రలు అందించడం.

- జూలై 2వ తేదీన 'డివార్మింగ్ - హేండ్‌వాషింగ్ డే'ను నిర్వహించడం.

- అవసరమైన పిల్లలందరికీ ఫోలిక్ యాసిడ్ మాత్రలు / సిరప్‌లు అందించడం.

- మధ్యాహ్న భోజన నిర్వాహకులు, ఆరోగ్య కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల సహాయకులు మొదలైన వారందరినీ పిల్లల ఆరోగ్య కార్యక్రమం, జవహర్ బాల ఆరోగ్య రక్షలో భాగస్వాములను చేయడం.

- పాఠశాలలో ప్రతి గురువారం "స్కూల్ హెల్త్ డే" గాను, ప్రతి మంగళవారం "రిఫరల్ డే" గాను నిర్వహించాలి.

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

# మార్చి - 2013

## ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 5-3-2013 న ($FA_4$) గురించి ప్రగతి పత్రాలను పిల్లలకు పంపిణీ చేయాలి.
- ఫలితాల ఆధారంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక అభ్యసన కృత్యాలు నిర్వహించాలి.
- పాఠశాల వార్షికోత్సవం నిర్వహించాలి.
- రెండవ ($SA_2$) సంగ్రహణాత్మక మూల్యాంకనం కోసం తరగతి వారీగా, విషయ వారీగా ప్రశ్నపత్రాల తయారీ.
- 1, 3 శనివారాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి.
- పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి.
- బాలల సంఘాలను సమీక్షించాలి.



**పనిదినాలు : 25 రోజులు**

## మార్చి - 2013 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | పునఃశ్చరణ | పునఃశ్చరణ | పునఃశ్చరణ | పునఃశ్చరణ | పునఃశ్చరణ |
| ఇంగ్లీష్ | **Revision** | **1. What is my Name?<br>2. Together we pull** | **Birbal outwits the Cheat** | Keep fit Worksheet - X | Revision |
| గణితం | పునఃశ్చరణ | పునఃశ్చరణ | నిత్యజీవితంలో గణితం<br>పేజి. నం (4)<br>దత్తాంశ వివరణ పేజి. సం. 10<br>అమరికలు పేజి. నం. 10 | పునఃశ్చరణ | రేఖాగణితం (25)<br>పునఃశ్చరణ |
| పరిసరాల విజ్ఞానం | పునఃశ్చరణ | పునఃశ్చరణ | పునఃశ్చరణ | పునఃశ్చరణ | పునఃశ్చరణ |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య |
| డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |



## ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- ఉపాధ్యాయులందరూ స్కూలు కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకావాలి.
- పాఠశాల నిర్వహణ కనీస విధానాలు అమలు పాఠశాల గ్రేడింగ్ చార్టులు నింపాలి.
- వరుసగా 3-5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్ళకు వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం - నేర్చుకుందాం' రేడియో పాఠాలను కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతి వారీగా వినిపించాలి.
- బి.సి. గ్రూపు పిల్లల ప్రగతిని పరిశీలించి ప్రత్యేక కృత్యాలు నిర్వహించాలి.
- కంప్యూటర్లు ఉన్న పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత అభ్యసనం అమలు జరిగేలా చూడాలి.
- నెలకు నిర్ధారించిన ప్రాజెక్టు పనులను పిల్లలతో చేయించాలి.
- గోడపత్రిక, పోస్టుబాక్సు మొదలగు వినూత్న కార్యక్రమాలను అమలుపరచాలి - సమీక్షించాలి.
- 1, 2, 3 తరగతులలో అదనపు అభ్యసనం కోసం స్నేహబాలకార్డులు ఉపయోగించాలి.

**పాఠశాలలో నేర్పే క్రమశిక్షణ జీవితానికి మార్గదర్శకత్వాన్ని కలిగిస్తుంది.**

# విద్యాప్రమాణాలు (Academic Standards)

## విషయవారీగా విద్యార్థిలో సాధించాల్సిన సామర్థ్యాలు

### తెలుగు

1. వినడం, ఆలోచించి మాట్లాడడం
2. చదవడం,అర్థంచేసుకుని చెప్పడం
3. రాయడం
4. పదజాలాభివృద్ధి
5. సృజనాత్మక వ్యక్తీకరణ
6. భాషను గురించి తెలుసుకోవడం
7. ప్రశంస - ప్రాజెక్టు పనులు

### ఆంగ్లము

1. Listening and Responding
2. Reading Comprehension
3. Conventions of Writing
4. Vocabulary
5. Awareness on Grammar
6. Creative Expressions - oral & written (Discourses)

### గణితం

1. సమస్య సాధన (Problem Solving)
2. కారణాలు చెప్పడం-నిరూపణ (Reasoning & Proof)
3. వ్యక్తీకరణ (Communicatoin)
4. సంధానాలు (Connection)
5. ప్రాతినిధ్యం (Representation)

### పరిసరాల విజ్ఞానం

1. విషయావగాహన
2. ప్రశ్నించడం - పరికల్పనలు
3. ప్రయోగాలు, క్షేత్ర పరిశీలనలు
4. సమాచార సేకరణనైపుణ్యాలు - ప్రాజెక్టు పనులు
5. బొమ్మలు గీయడం, నమూనాలు తయారుచేయడం
6. సౌందర్యాత్మక స్పృహ - వైఖరులు ప్రశంస
7. జీవ వైవిధ్యం - నిత్యజీవిత వినియోగం

### కళావిద్య

1. రంగులు వేయడం, చిత్రాలు గీయడం, అలంకరణ
2. నమూనాలు, బొమ్మల తయారీ
3. ఒరిగామి, టాన్‌గ్రామ్
4. కుట్లు, అల్లికలు

### సంగీతం - నృత్యం

1. పాటలు పాడడం
2. స్థానిక కళారూపాలు ప్రదర్శించడం
3. నాటకీకరణ,పాత్రపోషణ, మైమ్
4. వాద్యపరికరాల వినియోగం

### ఆటలు వ్యాయామవిద్య

1. ఆసక్తిగా పాల్గొనడం
2. నియమ నిబంధనలు పాటించడం
3. క్రీడాస్ఫూర్తి, ప్రశంస
4. ప్రత్యేక నైపుణ్యాలు

### ఆరోగ్య విద్య

1. శారీరక వికాసం
2. వ్యక్తిగత పరిశుభ్రత
3. పరిసరాల పరిశుభ్రత
4. ఆరోగ్య, ఆహారపుటలవాట్లు

### పని - విద్య

1. నమూనాలు వస్తువుల తయారీ
2. పనిముట్లు సామగ్రి వినియోగం
3. వ్యక్తుల సేవల వినియోగం
4. ఉత్సవాలలో పాల్గొనడం

### నైతిక విద్య

1. విచక్షణా పరిజ్ఞానం
2. సోదరభావం
3. సహనం, దయ
4. వ్యక్తి విలువలు హక్కుల పరిరక్షణ

# పాఠశాల విద్యాశాఖ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# ప్రాథమిక పాఠశాలల విద్యా విషయక క్యాలెండర్ - 2012-2013

## ఏప్రిల్ - 2013



### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 12-4-2013 నుండి 18-4-2013 వరకు రెండవ సంగ్రహణాత్మక మూల్యాంకనం పరీక్షలు.
- CCE రిజిష్టరులో పిల్లల ప్రగతిని నమోదు చేయాలి.
- పాఠశాల వార్షికోత్సవం నిర్వహించాలి.
- 22-4-2013 తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటుచేసి పిల్లల ప్రగతి పత్రాలను పంపిణీ చేయాలి.
- 23-4-2013 ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేసి రాబోయే విద్యా సంవత్సరానికి కావలసిన ప్రణాళికలను రూపొందించుకోవాలి - చివరి పనిదినం.
- 24-4-2013 నుండి 11-6-2013 వరకు పాఠశాలకు వేసవి సెలవులు.

**పనిదినాలు : 17 రోజులు**

### ఏప్రిల్ - 2013 సిలబస్

| విషయం | 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|---|
| తెలుగు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు |
| ఇంగ్లీష్ | Revision<br>Annual Exams | Revision<br>Annual Exams | Revision<br>Annual Exams | Revision<br>Annual Exams | Revision<br>Annual Exams |
| గణితం | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు |
| పరిసరాల విజ్ఞానం | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు | పునఃశ్చరణ<br>వార్షిక పరీక్షలు |
| శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య | శారీరక, ఆరోగ్య విద్య |
| కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య | కళావిద్య |
| డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ | డ్యాన్స్ & మ్యూజిక్ |
| పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య | పని విద్య |
| నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య | నీతి విద్య |

### అక్టోబర్ - తరగతి వారీగా, విషయవారీగా సంగ్రహణాత్మక మూల్యాంకనం ($SA_2$)లో విద్యా ప్రమాణాలు సాధించిన పిల్లల శాతం




1వ తరగతి




2వ తరగతి




3వ తరగతి




4వ తరగతి

### ఈ మాసంలో చేయాల్సిన కార్యక్రమాలు

- 1, 3 శనివారాలలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి.
- పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం నిర్వహించాలి. పిల్లల ప్రగతిని ప్రదర్శించాలి.
- ప్రతి నెల నాల్గవ శుక్రవారం లేదా నిర్ధారించిన తేదీలలో చిన్నారుల సభ (థియేటర్ డే) నిర్వహించాలి.
- బాలల సంఘాలను సమీక్షించాలి.
- ఉపాధ్యాయులందరూ స్కూలు కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకావాలి.
- పాఠశాల నిర్వహణ కనీస విధానాలు అమలు పాఠశాల గ్రేడింగ్ చార్టులు నింపాలి.
- వరుసగా 3-5 రోజులు బడికి హాజరుకాని పిల్లల ఇళ్ళకు వెళ్ళి తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- 'విందాం - నేర్చుకుందాం' రేడియో పాఠాలను కాలనిర్ణయ పట్టిక ప్రకారం తరగతి వారీగా వినిపించాలి.
- గ్రంధాయలయ పీరియడ్‌లో గ్రంథాలయ పుస్తకాలు చదివించాలి. పఠనానంతర కృత్యాలు చేయించాలి.
- బి.సి. గ్రూపు పిల్లల ప్రగతిని పరిశీలించి ప్రత్యేక కృత్యాలు నిర్వహించాలి.
- కంప్యూటర్లు ఉన్న పాఠశాలలో కంప్యూటర్ ఆధారిత అభ్యసనం అమలు జరిగేలా చూడాలి.




5వ తరగతి

**ఉపాధ్యాయుడే విద్యార్థికి ప్రత్యక్ష మార్గదర్శి**